# రాజుగా మరియు ప్రధాన యాజకునిగా యేసు పరిపాలనకు సువార్తలను కలుపుట

## Connecting the Gospels to Jesus' Reign as King and High Priest

### ఉపోద్ఘాతము

మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలను వ్రాతపూర్వకముగా పొందిన మొదటి క్రైస్తవుల దృక్పథము నుండి చదువుటకు ఈ పాఠము ఉద్దేశింపబ డినది. లూకా తన సువార్తను మరియు అపొస్తలుల కార్యమును థెయొఫిలాకు వ్రాసి యున్నాడు. లూకా తన ప్రతులను ఉపయోగించిన విధముగా మరియు మానవ ఊహ ప్రయత్నము ద్వారా మనము థెయొఫిలా ప్రక్కన కూర్చొని అతడు చదివిన దానిని (అతడు చదివినట్లుగా) చదువుదాము, ఇంకా మేలుకరముగా ఉండునట్లు, మనము నాలుగు సువార్తలను సమన్వయపరచి మన సొంత సువార్తను తయారు చేసికొందాము. క్రైస్తవులకు వ్రాయబడిన సువార్తలనుండి ఈ పాఠములో మన మర్థము చేసికొనవలసిన దానిని, మొదటి శతాబ్దపు మధ్యలో జీవించిన క్రైస్తవులకు బోధించి ఉంటారు. క్రైస్తవుల బైబిలు అధ్యయనమును, లేవీయ యాజకత్వము మరియు భౌతిక ఇశ్రాయేలు నుండి యేసుక్రీస్తు యాజకత్వము మరియు తన తండ్రి కొరకైన రాజ్యములో దేవుని కుమారుల అభివృద్ధి వైపు మళ్ళించుటకు ఇది ముఖ్యమైన పాఠము. మానవులలో నుండి దేవుడు పదిలపరచు ఫలము దేవుని పిల్లలయి ఉన్నారు, కాబట్టి ఆయన ఫలముగా ఉండునట్లు అభివృద్ధి చెందుట మన బాధ్యతయై యున్నది. మత్తయి 6:20; లూకా 3:9; మార్కు 4:26-29 చూడండి. వాస్తవానికి, దేవుడు మానవులను రూపించిన విధానము, ఆయన చిత్త ప్రకారము మనము అభివృద్ధి చెందవలెనని కోరుకుంటుంది. యేసుక్రీస్తు జీవితము మానవుల జీవితము లకు వెలుగైయున్నది; కాబట్టి, క్రొత్త నిబంధనలో ఆయన క్రైస్తవుల కొరకు జీవనియమమై యున్నాడు (1 యోహాను 1:2; రోమా 8:29; హెబ్రీ. 1:3; 8:10). సువార్తలలో, దేవుని రాజ్యములో మన పాత్రను గూర్చి వ్రాయబడిన యేసు బోధలు అర్థము చేసికొనుటకు, మన మనస్సులు సిద్ధపరచుకొనుటకు, దయచేసి లూకా 1:1-4 చదవండి:

1. "మన మధ్యను నెరవేరిన కార్యములను గూర్చి వివరముగా వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు."

   ఎ. మెస్సీయగా తన కుమారుని పంపుటను గూర్చి లూకాలోని దేవుని కథ "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను (క్రీస్తు) గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరినవి"(ది) లూకా 24:44.

   బి. లూకా ద్వారా సూచించబడిన అనేకులలో మత్తయి, యోహాను, ఒకవేళ మార్కు ఈ ముగ్గురు ఉండిఉంటారు. వారు "కన్నులారా చూచి వాక్య సేవ కులైనారు." ఈ నలుగురు క్రైస్తవుల చేత వ్రాయబడిన వివరములు, పరిశుద్ధాత్మ ఆవేశము ద్వారా వ్రాయబడినవిగా క్రైస్తవులచేత అంగీకరించబడినవి (లూకా 24:45-49).

   సి. "మనకు" అని చెప్పబడిన దానిలో లూకా కూడ ఒకడైయుంటాడు; అనగా, యూదులకు దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచున్న యేసుక్రీస్తును "కన్నులారా చూచిన" వారి ద్వారా ఆ క్రైస్తవులు బోధింపబడి ఉంటారు. హెబ్రీ. 2:2-4 చూడండి.

   డి. యేసు దేవుని కుడిపార్శ్వమున కూర్చొనిన తరువాత, భవిష్యత్తులో ఆయన పరిపాలనకు కలుపు యేసు బోధలు థెయొఫిలాకు బోధింపబడి ఉంటాయి (అపొ. కార్య. 7:56). లూకా "నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయ ముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు" అని వ్రాసినాడు. నాలుగుసువార్తలను అధ్యయనము చేయుట ద్వారా, అవే విషయములు థెయొఫిలాకు తెలుసని మనము నిశ్చయముగా ఎరుగవచ్చును.

2. దయచేసి అపొ. కార్య. 1:1-5 చదవండి.

   ఎ. వాటినన్నిటిని గూర్చి "పరిష్కారముగా తెలిసికొనిన" తరువాత, లూకా తన సువార్తలలో ఒక క్రమమైన వివరణ వ్రాసినాడు. తన పరిశోధన ఎలా చేసినాడో ఆయన చెప్పలేదు. మొదటి శతాబ్దములోని క్రైస్తవుల ఉపయోగము కొరకు ఇతర సువార్తలలో నుండి అధిక సమాచారమును "వరుసగా" రచించి ఉంటాడు. ఆయన నిర్మాణము సంఘములో అన్యులకొరకైనదై యుండ వచ్చును.

   బి. "ఆయన (యేసు) పరమునకు చేర్చుకొనబడిన దినమువరకు ఆయన చేయు టకును బోధించుటకును ఆరంభించిన వాటినన్నిటిని గూర్చి" లూకా తన సువార్తలో వ్రాసినాడు. లూకా 24:44-49 చూడండి.

3. అపొస్తులుడైన పౌలుతో సహ ప్రయాణికునిగా అపొస్తలుల కార్యములలోని దేవుని కథలో లూకా తన్నుతాను పరిచయము చేసికొనినాడు. అపొ. కార్య. 16:7, 10, 11, 40; 20:2, 5, 6 లో "వారు" నుండి "మేము" అను సర్వనామములోని మార్పును చూడండి. పౌలు తన విమర్శ కొరకు రోమాకు వెళ్ళునప్పుడు లూకా అతనిని వెంబడించినాడు (అపొ. కార్య. 27:1). "యేసుక్రీస్తు ద్వారా దేవుని సువార్తీకరణ" అని పేరుపెట్టబడిన అపొస్తలుల కార్యముల

అధ్యయనమయిన నా పుస్తకమును చూడండి. ఇది నా వెబ్‌సైట్‌లో కూడ ఉంచబడినది. www. kindomofchrist. info

నాలుగు సువార్తలను కలుపుటను గూర్చి ఇది మూడవ పాఠము. ఈ పుస్తకము లోని గత పాఠముల అంశములకు, చారిత్రక కథను మరియు యేసు మౌఖిక బోధలను కలుపుట పండ్రెండు, పదమూడు పాఠముల యొక్క గురి. అదే సమయములో రెండు పాఠములు, దేవుని కథకు మరియు పాత నిబంధనలోని బోధలకు సువార్తలను కలుపునట్లు బైబిల విద్యార్థులకు సహాయపడుటకు, రూపింపబడినవి. ఈ పుస్తకపు గురియైన-మన బైబిలు అధ్యయనములో క్రైస్తవులకు సహాయపడుటకు అవి కొన్ని ముఖ్య ఆలోచనలను కలిగి ఉన్నవి. ఈ పాఠములో, యేసు బోధలను, రాజుగా, ప్రధాన యాజకునిగా ఆయన పరిపాలనకు కలుపునట్లు క్రైస్తవులకు సహాయపడుటకు, నాలుగు సువార్తలలోని అంశములు తెలియజేయబడినవి.

## పాఠము

"క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యము" లోనికి "విశ్వాస ద్వారము"ను తెరిచి ఉంచవలెనని కోరుకొనిన క్రైస్తవులు, సువార్తలలో యేసు ద్వారా దేవుడు చేసిన ప్రధాన కదలికలను అర్థము చేసికొనవలసియున్నది. క్రీ॥శ॥ 30 ప్రాంతములో దేవుని ప్రవక్తగా యూదులకు సేవచేస్తూ ఉండగా యేసుక్రీస్తు జీవితము మరియు బోధలను గూర్చి ఆయన తెలిపిన వాటిని మనమర్థము చేసికొనవలసియున్నది. ఆయన జీవితము మరియు బోధలు నూతన నిబంధన యొక్క చట్టములైయున్నవి. అభివృద్ధి చెందుటకు మన ఆత్మలు ఎలా రూపింపబడినవో ఇది వివరిస్తుంది. నజరేయుడైన యేసు, యాకోబు సంతతికి, దేవుని చిత్తమును నోటిమాటగా అందించియున్నాడు. ఆయన బోధలలోని కొన్ని భాగములు, ఈ పుస్తకములోని గత పాఠములకు కలుపబడియున్నవి. కొన్ని బోధలు, యేసుక్రీస్తు "దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడి"న తరువాత (అపొ. కార్య. 2:33), జరిగిన సంఘటనలకు మాత్రమే కలుపబడినవి. అనేక సంబంధ ములు, రాజ్య వృత్తాంతము మరియు చారిత్రక లక్ష్యములలో దేవుని నిబంధనలతో కలుపబడినవి. అవి వెనుక ఆదామునకు, ముందు యేసుక్రీస్తు రాకడకు కలుపబడినవి. భూమిమీద ఆయన జీవితకాలము చరిత్రలో కీలకమైనది.

దేవుని రాజ్యములో మానవుల ప్రస్తుత పౌరసత్వమును గూర్చిన యేసు బోధలు, ఆత్మీయ ఇశ్రాయేలు అయిన సంఘమునకు మాత్రమే చేయబడినవి. "వారు (భౌతిక ఇశ్రాయేలీయులు) తమ అవిశ్వాసములో నిలువకపోయిన యెడల అంటుకట్ట బడుదురు." రోమా 11:23. మత్తయి 16:13-20లో తన తండ్రి కొరకు యేసు కడుతున్న సంఘము యొక్క అంశమును యేసు పరిచయం చేసినాడు. అపొస్తలుడైన పౌలుకు ఆయన ఇచ్చిన ఆజ్ఞలో యేసు గుర్తించిన రెండు రాజ్యములను అర్థము చేసికొనని ప్రజలు సంఘము రాజ్యముతో సమానమని చెప్ప ప్రయత్నిస్తున్నారు. అపొ. కార్య. 28:18 చూడండి. కాబట్టి, వారు, యేసు, పౌలు బోధించిన దేవుని రాజ్యమును బోధించుట లేదు (అపొ. కార్య. 20:25). మత్తయి 18:15-20లో సంఘములో క్రైస్తవ సంబంధములను యేసు సృజించినాడు; 15.వ. లో "నీ సహోదరుడు నీ యెడల తప్పిదము చేసిన యెడల మొ॥వి." 17.వ.లో సంఘ క్రమశిక్షణను గూర్చి చెప్పినాడు. 20.వ.లో ఆయన సంఘ నిర్మాణమునకు కావలసిన సంఖ్యను సూచించినాడు. యూదు లకు మరియు పండ్రెండు మందికి కూడ ఇవన్ని క్రొత్త ఆలోచనలుగా ఉన్నవి.

యేసు తన తండ్రి కొరకు కడుతున్న సంఘములాంటి సంస్థ భూమిమీద ఎప్పుడూ లేదు. ఈ అంశము ఈ పాఠమునకు చాలా పెద్దదవుతుంది; అయితే, "వాగ్దాన సంతానమైన" ఆత్మీయ ఇశ్రాయేలు, దేవుని కొరకు యేసుక్రీస్తు కడుతున్న సంఘమైయున్నదని మనము తెలిసికొన వలసియున్నది (రోమా 9:6-8; గలతీ. 3:26-4:7; 6:16). సాతాను రాజ్యము నుండి "బయటకు పిలువబడిన" ప్రజలలో యూదులు, అన్యులు ఇద్దరూ ఉన్నారు (లూకా 13:28-30; ఎఫెసీ. 3:6). ఈ "బయ టకు పిలువబడిన ప్రజలు," భూమిమీద కాలములో దేవుని ఆలయముగా రూపింప బడినారు (మత్తయి 18:20; 1 కొరింథీ. 3:16, 17; ఎఫెసీ. 2:19-22). సువార్తల నను సరించియున్న మిగిలిన క్రొత్త నిబంధన ప్రతులలో, పరిశుద్ధాత్మ ద్వారా యేసు, "క్రీస్తునందు" దేవుని సంఘమును వివరించియున్నాడు (1 థెస్స. 2:14).

ప్రజల సభగా ఉన్న సంఘము, క్రీస్తు శరీరముగా రూపొందుతుంది. విశ్వాసులైన వారి శరీరము, "సాతాను రాజ్యములో ఉన్న పరిపక్వత చెందిన ప్రజలతో చేయబడినది. మన జీవితములకు వెలుగుగా మనము యేసును అంగీకరించియున్నాము. 1:1-13లో ఇది యోహాను చెప్పిన సంగతి. ఈ సంఘము దేవుని ఆలయమైయున్నది. భూమిమీద తన ఆలయములో దేవుడు నివసించువిధానము, పరిశుద్ధాత్మ ద్వారా అయిఉన్నది. యేసు ఇశ్రాయేలీయులతో "కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను" లూకా 11:12, 13. అయితే, యేసు వారి మనస్సాక్షులలో నుండి దోషారోపణను తీసివేయుటకు సరియైన బలిగా అవనంత వరకు, దేవుని "వాగ్దాన పిల్లల"తో పరిశుద్ధాత్మ సహవాసము అందు బాటులోనికి రాదని కూడ ఆయన చెప్పినాడు.

"తాను మరియు తన తండ్రి మూడు రోజులు మహిమపరచబడిన" తరువాత ఆయన రాకను గూర్చి, యేసు శిష్యులకు పదేపదే వివరించినప్పటికి, వారు అర్థము చేసికొనలేదు (మత్తయి

16:21-23). సుమెయోను, "నీ హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోవునని" మరియను హెచ్చరించినాడు (లూకా 2:35). "ఆయన తల్లి యేసు సిలువ యొద్ద నిలిచుండుట" జరిగినది (యోహాను 19:25). యేసు తన మరణమును గూర్చి చేసిన ప్రకటనను, "మీరైతే నేనెవడనని చెప్పుకొనుచున్నారు?" లూకా 9:18-22 అను ఆయన ప్రశ్నకు, పేతురిచ్చిన సరియైన జవాబు తరువాత, ఉంచుటకు లూకా ఎన్నుకొనినాడు. అప్పుడు లూకా యేసు రక్షణ ప్రకటనను తెలియజేసినాడు: "రక్షణ" అను మాట యొక్క ఉపయోగమును అది తెలియజేయబడిన సందర్భములోనే అర్థము చేసికొనవలయును. పాపి యొక్క గతపాపముల నుండి రక్షణ ఒక సందర్భము, క్రైస్తవుల రక్షణ వేరొక సందర్భము. రెండు సందర్భములలోను కృప అవసరమైయున్నది. "...చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యమని చెప్పెను" లూకా 9:22, యేసు యొక్క ఈ ప్రకటనను, రోమా 6:5 నందలి "మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమైయుందుము." అని పౌలు ప్రకటనతో అపొస్తలుడైన పౌలు ఎలా కలిపినాడో దయచేసి గమనించండి: ఈ సంద ర్భములో "రక్షణ" అనగా; "ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములో నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగు చున్నది" కొలొస్స. 1:13, 14. వారి సృష్టి కొరకైన దేవుని ఉద్దేశమునందు విశ్వాసము కలిగియుండి, వారి మారుమనస్సులో క్రొత్త నిబంధనను అంగీకరించుట ద్వారా నీటిలో బాప్తిస్మము పొంది తమ్మును తాము దేవునికి లోపరచుకొను పాపులను దేవుడు రక్షిస్తాడు (రోమా 6:1-4).

క్రైస్తవుల కొరకైన యేసు సందేశములలో అధిక భాగము మనము మన రక్షణలో ఎదుగుటను గూర్చినవైయున్నవి (1 పేతురు 2:1-3). మన రక్షణను గూర్చి మనము వేరొక సువార్త నమ్మవలెనని సాతాను, వాడి బోధకులు అనుకొంటారు. "మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు నందు సజీవులు గాను మిమ్మును మీరే ఎంచుకొనుడి" రోమా 6:11. లూకా 9:23-27 నందలి యేసు ఆజ్ఞయొక్క సందర్భములో, క్రైస్తవులు కొనసాగవచ్చును. ఇశ్రాయేలీయులకు మూడు సంవత్సరములకంటె ఎక్కువ దేవుని రాజ్యమును నోటిమాటగా బోధించిన తరువాత:

> *ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి-ఇదిగో యెరూషలేమునకు వెళ్ళు చున్నాము; మనుష్య కుమారుని గూర్చి ప్రవక్తలచేత వ్రాయబడిన మాటలన్నియు నెరవేర్చబడును. ఆయన అన్యజనులకప్పగింపబడును; వారు ఆయనను అపహసించి, అవమానపరచి, ఆయన మీద ఉమ్మివేసి, ఆయనను కొరడాలతో కొట్టి చంపుదురు; మూడవ దినమున ఆయన మరల లేచునని చెప్పెను. వారు ఈ మాటలలో ఒకటైనను గ్రహింపలేదు; ఈ సంగతి వారికి మరుగుచేయబడెను గనుక ఆయన చెప్పిన సంగతులు వారికి బోధపడలేదు.* లూకా 18:31-34

యేసు ప్రవక్త కూడ అయినందున, తాను మరణించుటకు ఆయన యెరూషలేము నకు వెళ్ళవలసియున్నది (లూకా 13:33). పస్కాపండుగకు ముందే వెళ్ళవలెనని ఆయన అనుకొనినాడు. పండ్రెండు మందితో కలిసి పస్కా భోజనంచేస్తుండగా, యేసు "యొక రొట్టె పట్టుకొని కృతాజ్ఞతాస్తుతులు చెల్లించి దాని విరిచి, వారికిచ్చి-ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని-ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన" లూకా 22:19, 20 అని చెప్పెను. క్రైస్తవులు వారము మొదటి దినమున కూడుకొనుటకు ఇది ప్రధాన కారణము (అపొ. కార్య. 20:7). దేవుని ప్రజలు, ఆయనను ఆత్మతో సత్యముతో ఆరాధించు ఒక కాలము వచ్చుచున్నదని యేసు సమరయ స్త్రీతో చెప్పినాడు (యోహాను 4:21-24). మరియు యేసు "నా శరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు; అంత్యదినమున నేను వానిని లేపుదును" యోహాను 6:54 అని చెప్పినాడు. యేసు ఈ ప్రకటన చేయు సందర్భములో, తన మనస్సులో ప్రభువు రాత్రి భోజనము కన్న ఎక్కువ కలిగియున్నాడనుటలో సందేహములేదు; అయితే క్రైస్తవులు-దేవుని, యేసును ఆత్మతో సత్యముతో ఆరాధించుటలో ఇది ఒక పద్ధతి. ప్రభువు రాత్రి భోజనము ఆరాధన, క్రొత్త నిబంధనలో అన్ని విషయములవలెనే, సహవాసమువంటి సంబంధమును కలిగిఉన్నది (1 కొరింథీ. 10:14-17; 11:17-34). "కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలు" అని పేరుపెట్టబడిన నా పుస్తకము, నాలుగవ భాగములో "ప్రభువు రాత్రి భోజనము" అను ఐదవ పాఠమును చూడండి. సహవాసము అనగా, లూకా 18:31-34లో యేసు వివరించిన విధానములో మనము చేరియుండుట. మత్తయి 27:27-31 చూడండి. దానిని ఒక ఆదివారపు చట్టము లేక ఆచారముగా చేసిన మనలో అనేకమందికి దేవుడు సహాయము చేయును గాక.

"ఆదామునందు" యేసు మరణించెను. ఆయన శ్రమ పడినాడు; అది ఆయన త్రాగవలసిన పాత్రయైయున్నది. "నా తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని ఇది నా యొద్దనుండి తొలగిపోవుట సాధ్యము కానియెడల, నీ చిత్తము సిద్ధించునుగాక" మత్తయి 26:42 అని యేసు ప్రార్థించినాడు. ఆయన చివరి వేధనకరమైన మాట, "నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివి" మత్తయి 27:46. "అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను" మత్తయి 27:51. ఇది, క్రైస్తవులకు మరియొక బోధను పరిచయము చేసినది. అది మెల్కీసెదెకు క్రమము చొప్పున యేసుక్రీస్తు యాజకత్వము. క్రొత్తనిబంధన పుస్తకమైన హెబ్రీయులకు వ్రాయ బడిన పత్రికను గూర్చి కార్యరూపకమైన అవగాహన లేనట్లయితే, యేసుక్రీస్తునందు, ప్రధానయాజకునిగా ఆయన పాత్రనందు మనము విశ్వాసము కలిగి ఉండలేము లేక మనము ఆయనను అభినందించలేము. "హెబ్రీయులకు" అని పేరు పెట్టబడిన నా పుస్తకమును చూడండి. ఈ పుస్తకము, ఈ ప్రాముఖ్యమైన ప్రతిని చదవుట ఎలా అను దానిని గూర్చినదైయున్నది.

విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధనందు, సిలువపై యేసుక్రీస్తు జీవితపు బలి, క్రైస్తవుల కరుణాపీఠమైనది. రోమా 3:26 లోని "కరుణాధారము" అను మాటకు హెబ్రీ 9:5 లోని "కరుణాపీఠము" నకు వాడబడిన గ్రీకు మాటే వాడబడినది. తిరిగి జన్మించిన పాపులు "క్రీస్తునందు" అను క్రొత్త పాలనలో జీవిస్తారు. నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోకసంబంధమైనదయితే, నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదు" యోహాను 18:36 అని యేసు పిలాతుతో చెప్పినాడు. పేతురు, పౌలు ఇరువురి ద్వారా "క్రీస్తునందు" అను మరొక స్థలము గుర్తింపబడి యున్నది. యేసుక్రీస్తు పాప పరిహారార్థబలిగా, మరియు క్రైస్తవుల మనస్సాక్షిని శుద్ధి చేయుటకు కూడా తన్నుతాను అర్పించుకొనక ముందు ఎప్పుడు, ఉనికిలో లేనటువంటి పరిధి ఇది (హెబ్రీ. 9:8-14). "క్రీస్తునందు" అను పాలన లోకములో ఉన్నది కాని అది లోకసంబంధమైనదికాదు (2 కొరింథీ. 10:3-6). క్రొత్త పరిపాలనను సృజించుటలో ఆయన క్రొత్త నిబంధన ఒక కారణమైనప్పటికి, మనకు ఆయన క్రొత్త నిబంధన ఇచ్చుట దేవునికవసరమైయున్నది (హెబ్రీ. 10:8-12).

మన జీవితములో సరిదిద్దవలసిన విషయములను గూర్చి, మనము శుద్ధ మనస్సాక్షితో జీవించగలుగునట్లు, క్రైస్తవుల కొరకైన ఫలితమే ఈ క్రొత్త పరిపాలన. దోషారోపణ లేకుండ మనలను మనము పరీక్షించుకొనవచ్చును. "లోకరాజ్యము"లోని పరిపక్వత చెందిన ప్రజల దోషారోపణ "మంచి, చెడులు ఎరుగు" సామర్థ్యము యొక్క ఫలితము. పరిపక్వత చెందిన ప్రజల దోషారోపణ వారిని నాశనం చేస్తుంది. అది వారి సహజ అవసరతయైన మహిమను దొంగిలిస్తుంది. క్రైస్తవులు దోషారోపణలేని జీవితాలు జీవిస్తారు కాబట్టి, పరిశుద్ధాత్ముడు మనతో సహవసిస్తాడు (రోమా 8:1, 2). దేవుని ప్రజల మనస్సాక్షులలో నుండి అపరాధమును తీసివేయుట క్రొత్త సంగతి. ఈ కృప క్రొత్త నిబంధనలో మాత్రమే ఇవ్వబడినది. పరిశుద్ధాత్మ ద్వారా దేవునితో సహవాసము కలిగియుండుటకు, యేసు బలి దానపు కృప, ఆయన పరిశుద్ధ రక్తము, క్రైస్తవులకు అవసరమైయున్నది (హెబ్రీ. 10:1-3). మన మనస్సాక్షులలోనుండి దోషారోపణ తీసివేయ బడనంతవరకు పరిశుద్ధాత్ముడు విశ్వాసులతో సహవాసము చేయడు (అపొ. కార్య. 2:38). క్రొత్త నిబంధన ప్రకారము, మారుమనస్సు పొందిన పాపుల మనస్సాక్షులలో నుండి దోషారోపణను, యేసు రక్తము ఇంకా శుద్ధిచేస్తుంది (రోమా 5:1; హెబ్రీ. 8:12; 1 యోహాను 1:7). అయినప్పటికి, యేసుక్రీస్తు యాజకత్వము ఇప్పుడు పరలోకములో ఉన్నది-యెరూషలేములో కాదు (హెబ్రీ. 8:1).

"సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్ళును కారెను." యోహాను 19:34. దీనిని అపొస్తలుడైన యోహాను చాలా జాగ్రత్తగా గమనించినాడు. యోహాను తన మొదటి పత్రికలో తన సొంత సాక్ష్యమును వినియో గించినాడు (1 యోహాను 5:6-8). ఈ సాక్ష్యము, క్రీస్తు విరోధికి వ్యతిరేకముగా సంఘమును ప్రోత్సహించుటకు పనిజేస్తుంది (1 యోహాను 4:2, 3). దేవుని ప్రజల ద్వారా పరిశుద్ధాత్మ సహవాసము "అడుగ"బడకముందు, యేసుక్రీస్తు తన తండ్రిచేత మహిమ పరచబడటం అవసరమైయున్నది (లూకా 11:13). యోహాను 7:37-39; హెబ్రీ. 9:8-14 చూడండి. యేసు అడుగువారికి పరిశుద్ధాత్మను పంపించిన తరువాత, ఇది మూడువేలమందికి సంభవించినది. యోహాను 3:5-8; అపొ. కార్య. 1:4-11; 2:36-41 చూడండి.

పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడిన క్రైస్తవులు, మన అనుదిన జీవితములలో మోషే ధర్మశాస్త్రము యొక్క విధులను నెర వేరుస్తారు (రోమా 8:1-4). యేసు ధర్మ శాస్త్రమునైనను, ప్రవక్తలవచనములనైనను కొట్టివేయుటకురాలేదు, ఎందుకంటె, అవి ఆయన ద్వారా మరియు మన మారుమనస్సులో పరలోకరాజ్యమును అంగీకరించిన వారి ద్వారా నెరవేర్చబడుచున్నవి (మత్తయి 5:17-20). మత్తయి ఐదు నుండి ఏడు అధ్యాయములలో మత్తయి గుర్తించిన యేసు సందేశము, మోషే ధర్మశాస్త్రమును నెరవేర్చు మార్గమైయున్నది; అయినప్పటికి, యేసుక్రీస్తు రాజు, ప్రధాన యాజకుడు అయిన తరువాత మాత్రమే జరుగుతుంది (రోమా 8:3, 4). దేవుని రాజ్యమును అంగీకరించి, దేవుని కుమారులుగా జీవించువారిలో, లేవీయ యాజకత్వపు ధర్మములు ఎలా నెరవేర్చబడతాయో ఆయన సందేశము వివరిస్తుంది. మత్తయి 5:21-48 చూడండి. విశ్రాంతి దిన ఉద్దేశముతో ప్రజలు ఎలా జీవించాలో యేసు బోధించినాడు. పరిసయ్యుల న్యాయ విధానమును యేసు అభినందించలేదు. "అప్పుడు యేసు- విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమా కీడు చేయుట ధర్మమా?" లూకా 6:9. క్రైస్తవులు కుమారుని రాజ్యములోనికి మార్పు చెందియున్నారు. క్రైస్తవులను పరిశుద్ధ పరచుటలో తండ్రి, కుమారులతో పరిశుద్ధాత్ముడు చురుకుగా కలిసియున్నాడు (2 కొరింథీ. 13:14; ఎఫెసీ. 1:3-14; 1 పేతురు 1:1, 2).

సువార్తలలో యేసు బోధించిన కొన్ని వేదాంతములు, యేసు పరిపాలించుటకు ముందు మరియు ఆయన రాజైన తరువాత దేవుని ప్రజలకు అన్వయింపబడినవి. ఉదాహరణకు, సృష్టిలో దేవుని ఉద్దేశము ఎల్లప్పుడు అదే విధముగా ఉంటుంది. జీవనియమము మరియు ప్రకృతి నియమము మారలేదు. భౌతిక జీవితములో ప్రకృతి నియమము ప్రకారము విత్తనము ఎలా పెరుగుతుందో మనమర్థము చేసికొనినందు వలన, దేవుని రాజ్యము మనలో ఎలా ఉంటుందో క్రైస్తవులు అర్థము చేసికొనగలరు. దేవుని రాజ్యములో "జీవనశైలి" మన ఆత్మల కొరకైన జీవనియమము ప్రకారము మనలోనే అభివృద్ధి చెందుతుంది (రోమా 8:1, 2). క్రైస్తవుల "ఆత్మలు" వ్యవసాయ క్షేత్రములు. మనము నేర్చుకొని, నమ్మి, మన అంతరంగ పురుషులలో దేవుని వాక్యము నందు మన విశ్వాసముంచుతాము; తద్వారా, నిత్య జీవవిత్తనము మన మనస్సులు, హృదయములలో విత్తబడుతుంది. మనక్రొత్త జన్మ క్రమమును ప్రారంభించు టకు"అక్షయబీజము"

ను తెలిసికొని, నమ్మి, విశ్వాసము ద్వారా అంగీకరించవలెను (1 పేతురు 1:22-25). దయచేసి పండ్రెండవ పాఠమును తిరిగి చదవండి.

మన క్రొత్త జన్మనుగూర్చి భోధింపబడిన అదే దేవుని వాక్యము నందలి క్రైస్తవుల విశ్వాసము, మనము యేసువలె ఆలోచించి, అనుభూతి చెందునంతవరకు, మనలో నిరంతరము ఫలిస్తుంది (మత్తయి 5:3-10). మనము యేసువలె ఆలోచించటం ప్రారంభించగానే, యేసువలె చేయటం ప్రారంభింస్తాము. మనము నీతిని అభ్యసిస్తాము (మత్తయి 5:20). మన నైతిక అభ్యాసము మనలను పరిశుద్ధతలోనికి నడిపిస్తుంది (రోమా 6:19; 1 పేతురు 1:16). తన పిల్లలలో దేవుని వాక్యము నాటబడిన విధానము, సంతోషముగా ఎలా ఉండాలో అను దానిని గూర్చి యేసు బోధలను మన అభ్యాస ములో పెట్టుట ద్వారా తెలుస్తుంది (గలతీ. 4:19; యాకోబు 1:21-25). మనము దేవుని చిత్తమును చేయుటవలన, మన అభ్యాసము నైతికమైనది. మన నైతిక అభ్యా సము ద్వారా మనము "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొంటాము" రోమా 12:2. దేవుని చిత్తమును అభ్యసించుట, రాజ్యపు జీవితము జీవించుటయే. మన మనస్సులు మారి నూతన మగుటవలన, మార్పు చెందుట ద్వారా మన జీవిత భాగము ముందుకు కొనసాగుతుంది. మత్తయి 5:3-7:27లో ఆయన బోధలన్నిటిని గూర్చి మత్తయి 7:24లో యేసు ఉద్దేశించినది ఇదే.

ఫలితము, సంతోషకరమైన దేవుని కుమారుని వ్యక్తిత్వమును క్రైస్తవులు అభివృద్ధి చేసికొనుట. వాస్తవికతతో మరియు ఇతర ప్రజలతో మమేకమవుట కొరకు యేసు సరియైన ఉద్రేక వైఖరులను మనకు బోధించినాడు. విశ్వాస పూరిత హృదయముతో ఉన్న ప్రజలు, యేసు తెలియజేసిన ఎనిమిది వైఖరులతో నింపబడతారు. అవి దేవు డిచ్చిన అవసరతల కొరకు తృప్తిని కనుగొనుటకు యోగ్యమైనవి (మత్తయి 6:33, 34). మన సహజ అవసరతలకు, తృప్తి-కలిగిన లేక తృప్తి కలుగునను నిరీక్షణ కలిగిన ప్రజలకు సంతోషముంటుంది. ప్రస్తుతము క్రైస్తవుల కొన్ని అవసరతలు తీర్చబడతాయని దేవుడు నమ్మిక కలిగిస్తున్నాడు మరియు యేసు వచ్చినప్పుడు మరికొన్ని తీర్చబడతా యని ఆయన మనకు నిరీక్షణ నిస్తున్నాడు (రోమా 8:22-25; 1 పేతురు 1:7). జీవిత సవాలును ఎదుర్కొనుటకు మనము దృఢమైన శీలమును వృద్ధిచేసికొంటాము (మత్తయి 7:25-27). క్రైస్తవుల సవాలులు, దేవుని నిత్య పిల్లలను అభివృద్ధిపరచుటకు దేవుని పాఠశాలయైయున్నవి (హెబ్రీ. 12:4-14). మనము ఇతరులకు ఉప్పు, వెలుగు అవుతాము (మత్తయి 5:13-15; 9:37, 38).

దేవుని రాజ్యము ప్రజల యొద్దకు "ఎలా వస్తుందో" వివరించుటకు యేసు తరచుగా ఒక చెట్టును ఉపయోగించినాడు. దేవుని రాజ్యజీవితము, "తిరిగి జన్మించిన" ప్రజల యొక్క వ్యక్తిత్వము, శీలములోనికి చొచ్చుకుపోతుంది. క్రైస్తవులు రాజ్య సంస్కృ తిలో వెలుగు కుమారులుగా గుర్తింపబడతారు (మత్తయి 4:17; 7:18-20; 12:33-37; 1:31-33; యోహాను 12:36). రాజ్య సంస్కృతియైన, యేసు రాజ్యపు జీవిత విధానము నకు మనము మార్పుచెందియున్నాము. మనమింకా భూమిమీద ఉండగా ఇది మన జీవితమవుతుంది. అన్ని కాలాలకు సంబంధించిన ప్రజలు, వారు జన్మించిన సంస్కృతితో తమ్మును గుర్తించుకొనవలెనని చూస్తారు. దేవుని రాజ్యపు సంస్కృతిలో మనము గుర్తింపబడవలెనని చూస్తాము-అక్కడ దుష్ట ప్రజలుండరు (1 కొరింథీ. 6:9, 10; గలతీ. 5:19-22; ప్రకటన 21:8).

దేవుని రాజ్య ఆత్మీయ ప్రసన్నతను సాధారణ ప్రజలు అర్థము చేసికొనునట్లు సహాయపడుటకు, వారు అర్థము చేసికొనిన ప్రకృతి విషయములను యేసు ఉప యోగించినాడు. ప్రజలు రాజ్యములో తమ్మును తాము పిల్లలుగా చూచుకొని, దాని యోగ్యమైన జీవితమును ఆనందించుటకు సహాయపడుట ఆయన గురియైయున్నది. యేసు తన ప్రత్యక్షత ద్వారా దేవుని మూర్తిమంతమును ఇశ్రాయేలీయులకు తెలియజేసి నాడు. ఆయన దేవుని రాజ్యమును బోధించి, దాని యోగ్యమైన జీవితము అనగా పరలోక రాజ్యపు సంస్కృతిని తెలియజేసినాడు. రాజ్యము యొక్క ఆయన బోధ, చాలా మంది ఇశ్రాయేలీయులకు క్రొత్తగా ఉన్నది. యేసు బోధ యొక్క ఉద్దేశము, లేవీయ యాజకత్వమునకు "కలుపుటో" లేక దానిని పునరుద్ధరించుటో కాదు. ఆయన అనగా మెస్సీయ రావలసియున్నదని ప్రజలకు తెలియజేయుటకు, క్రొత్త ద్రాక్షరసమును పాత తిత్తిలలో పోయకూడదను ఉపమానమును యేసు ఉపయోగించినాడు. పాత భౌతిక నిర్వహణను సరిచేయుటకు కాక క్రొత్త ఆత్మీయ ఆలోచనతో-దేవుని జీవమును గూర్చి ఆలోచిస్తూ-ఆయన వచ్చినాడు. మత్తయి 9:14-17; 10:32-39 చూడండి. రాజ్యమును బోధించుటకు మెస్సీయ వచ్చియున్నాడు గనుక పరలోక రాజ్యము సమీ పమైయున్నది.

యేసు ఉపమానములు మరియు ఆయన ఇతర బోధలను అర్థము చేసికొన గలిగిన వారికి రాజ్యము సమీపముగా ఉన్నది. "అందువలన-పరలోక రాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతి శాస్త్రియు తన ధననిధిలో నుండి క్రొత్త పదార్థములను పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యాజమానుని పోలియున్నాడు "మత్తయి 13:52. "భౌతిక రాజ్యపు జీవిత పెట్టి"లో ఉన్నవారు, పరలోక రాజ్యమును గూర్చిన బోధలను అర్థము చేసికొనలేరు. రాజ్యమును గూర్చి ఆజ్ఞాపింపబడినవారు ఉప మానములు వినినట్లుగానే వారు కూడ వినినప్పటికి, వారు అర్థముచేసికొనలేకపోయిరి (మత్తయి 13:10-17).

పైన చెప్పిన లేఖనములు నెరవేర్చబడినప్పుడు, అనేకమంది కుమారులను మహిమకు తెచ్చు ఆయన పని సంపూర్తి అవుతుంది. దేవుని కుటుంబంలోని పిల్లలు, "క్రీస్తునందు" అభివృద్ధి చెందుతారు. దేవుని రాజ్యములో ఆయన ఫలము కొరకు యేసు తిరిగి వస్తాడు. "మీరనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధముగా ఉండుడి" మత్తయి 24:44.

*అప్పుడు మనుష్య కుమారుని సూచన ఆకాశమందు కనబడును. అప్పుడు మనుష్య కుమారుడు ప్రభావముతోను మహా మహిమతోను ఆకాశ మేఘారూఢుడై వచ్చుట చూచి, భూమిమీద నున్న సకల గోత్రముల వారు రొమ్ము కొట్టుకొందురు. మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివర నుండి ఆ చివర వరకు నలుదిక్కుల నుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగు చేతురు. మత్తయి 24:30, 31*

*ఇది జరుగ నారంభించినప్పుడు మీరు ధైర్యము తెచ్చుకొని మీ తలలెత్తుకొనుడి, మీ విడుదల సమీపించుచున్నదనెను. లూకా 21:28*

*జల ప్రళయము వచ్చి అందరిని కొట్టుకొనిపోవువరకు ఎరుగకపోయిరి. ఆది. 6:7; 7:21 చూడండి. అలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును. ఆ కాలమున ఇద్దరు పొలములో ఉందురు, ఒకడు తీసికొనిపోబడును. ఒకడు విడిచి పెట్టబడును. ఇద్దరు స్త్రీలు తిరుగలి విసరుచుందురు, ఒకతె తీసికొనిపోబడును, ఒకతె విడిచి పెట్టబడును. మత్తయి 24:39-41*

*కాబట్టి మీరు జరుగబోవు వీటినెల్లను తప్పించుకొని, మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకు శక్తి గలవారగునట్లు ఎల్లప్పుడును ప్రార్థనచేయుచు మెలకువగా ఉండుడని చెప్పెను. లూకా 21:36*

తీర్పు దినము మరియు పరలోకము, నరకమును గూర్చిన ఈ వివరములు, పాత నిబంధనలో బయలుపరచబడలేదు. మార్కు 9:42-50లో చిన్న పిల్లలను ఆటంక పరచు ప్రజలను గూర్చి ఆయన సంభాషణను ముగించుచుండగా యేసు యెషయా చెప్పిన దానిని చెప్పినాడు. మానవులు ఆత్మలన్ని దేవుని దగ్గరనుండి వచ్చినవి అవి మరల తీర్పు దినమున దేవుని దగ్గరకు తిరిగి వెళ్ళుతాయి. మానవుల ఆత్మ ఎప్పటికి మరణించదు. తీర్పు తరువాత దేవునితో ఉండుటకు అనుమతింపబడని వారిని గూర్చి యెషయా మాట్లాడినాడు. ఆయన చెప్పిన దానిని యేసు తిరిగి చెప్పినాడు, "వారి పురుగు చావదు; అగ్ని ఆరదు." మనము, మరింత వివరణాత్మక అధ్యయనము ద్వారా అర్థము చేసికొనవలసిన అంశములు కలవు.

తన పిల్లలు మంచి పనులు చేయాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు; అయితే, మంచి క్రైస్తవులు తమ హృదయములు మరియు మనస్సులలో వ్రాయబడిన జీవనియమముల ద్వారా పురికొల్పబడవలెను (మత్తయి 7:17-20; 12:33-37; 1 కొరింథీ. 13:3). మంచి కొరకు మనము చేయు పనులు మన వ్యక్తిగత తీర్పునందు చర్చించబడతాయి (యోహాను 5:28-30). యేసు నోటిమాటగా వారి తీర్పును గూర్చి యూదులకు మరియు సంఘమునకు వ్రాయబడిన సువార్తల ద్వారా చెప్పినప్పటికి, ఆయన బోధలు ప్రజలందరకు సంబంధించినవైయున్నవి. మన ఆత్మలు మన శరీరములను విడిచిన తరువాత అవి మార్పు చెందుతాయి. మత్తయి 25:14-46; లూకా 19:11-27; ప్రకటన 20:11-15 చూడండి. ప్రజలందరి కొరకు తీర్పును గూర్చి ఆ తరువాత జీవితమును గూర్చి వారు నరకములో ఉన్న పరలోకములో ఉన్న, యేసు స్పష్టమైన సమాచారమును బయలు పరచినాడు. లూకా 6:35; 9:23-27, 62; 10:18-20; 12:4-10, 13-21 చూడండి. ఈ లేఖనముతో పాటు యేసు బోధలలోని అనేక లేఖనములు చివరి తీర్పునకు నడిపించాయి. ఆయన మరణానంతర జీవిత మును గూర్చి కూడ కొన్ని ప్రత్యేకమైన వివరములను తెలియజేసినాడు. లూకా 16:19 -31; 18-30; 20:34-38 చూడండి.

పైన చెప్పిన దీవెనలన్ని, థియోఫిలా వంటి ప్రజలు మరియు సువార్తలు చదివే అవకాశము కలిగిన అనేకమంది క్రైస్తవుల ద్వారా ఇంతకుముందే అనుభవించబడినవి. క్రైస్తవ వేదాంతములు, భక్తియుక్తమైన నీతి మరియు క్రైస్తవ అభ్యాసములు, ఈ ఆశీర్వాదములలో చేర్చబడియున్నవి. దేవుని కథను మనము మన కాలమునకు ముందుకు తీసికొనిరాలేము కాని ఈ మూడు విషయములను మనము "క్రీస్తునందు" మన జీవితములకు అన్వయించుకొనగలము. "తన (అతని/ఆమె) సిలువ నెత్తుకొని నన్ను (యేసును) వెంబడించు" లూకా 9:23 టకు తగినంత విశ్వాసముగల ప్రజల కొరకు యేసు జీవిత వైఖరులన్నింటిని సృజించినాడు. క్రైస్తవులు ప్రత్యేకముగా గమనించకోరుకొను మరికొన్ని యేసు బోధలు సువార్తలలో నుండి క్రిందివ్వబడినవి. విస్తృతముగా వ్రాయుటకు ఈ పాఠములో తగినంత స్థలము లేదు.

ఐక్యత: "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రమే నేను ప్రార్థించుట లేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించు చున్నాను" యోహాను 17:20, 21

ప్రకటన: "తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు మరుగు పరచినావని నిన్ను స్తుతించుచున్నాను" మత్తయి 11:25

ప్రేమ: "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వానియొద్ద నివాసము చేతుము" యోహాను 14:23; 1 యోహాను 4:13-21 చూడండి.

పేదలు: "అయితే నీవు విందు చేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటి వాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యుపకారము చేయుటకు వారికేమియు లేదు గనుక నీవు ధన్యుడవగుదువు; నీతి మంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను" లూకా 14:13, 14

లోభము: "మరియు ఆయన వారితో-మీరు ఏ విధమైన లోభమునకు ఎడ మియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" లూకా 12:15

గృహ నిర్వాహ కత్వము: "మిక్కిలి కొంచములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును; మిక్కిలి కొంచములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును. కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండని యెడల సత్య మైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండని యెడల మీ సొంతమైె నది మీకు ఎవడిచ్చును?" లూకా 16:10-12

దేవదూషణ: "మనుష్యకుమారుని మీద వ్యతిరేకముగా ఒక మాట పలుకు వానికి పాపక్షమాపణ కలుగునుగాని, పరిశుద్ధాత్మను దూషించువానికి క్షమాపణలేదు" లూకా 12:10

వివాహము: "గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదు" మత్తయి 19:6

అన్యులు: "అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమగాను నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన నీ రక్షణను నేను కన్నులారా చూచితిని" లూకా 2:29-32

నాయకత్వము: "తండ్రి తన చేతికి సమస్తమును అప్పగించెననియు, తాను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్ళవలసి యున్నదనియు యేసు ఎరిగి భోజన పంక్తిలో నుండి లేచి తన పై వస్త్రము అవతలపెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్ళెములో నీళ్ళుపోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలు పెట్టెను" యోహాను 13:3-5

సువార్తీకరణ: "యేసు వారి సమాజమందిరములో బోధించుచు, (దేవుని) రాజ్య మును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు గలిలయయందంతట సంచరించెను" మత్తయి 4:23. దయచేసి లూకా 4:18, 19లో ఆయన పరిచర్య ప్రకటనను చూడండి. "రోగులకేగాని ఆరోగ్యముగల వారికి వైద్యుడ క్కరలేదు. మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని గానీ నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను" (లూకా 5:31, 32). "మనుష్యులను పట్టుటకు" యేసు పండ్రెండు మందిని ఏర్పరచుకొనినాడు లూకా 5:10; 6:12-16. "దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను" లూకా 9:2 "అటు తరువాత ప్రభువు డెబ్బదిమంది యితరులను నియ మించి, తాను వెళ్ళబోవు ప్రతి ఊరికిని ప్రతిచోటకిని తనకంటె ముందు ఇద్దరిద్దరినిగా పంపెను" లూకా 10:1.

యేసు సువార్తీకరణ పద్ధతి, చేయుట ద్వారా నడిపించుటయై యున్నది. అప్పుడాయన తాను సువార్త ప్రకటించిన వారిలోనుండి తన పనిలో చేరుటకు మనుష్యులను ఎన్నుకొంటాడు. ఆయన బోధిం చిన రాజ్య సందేశమునే వారు బోధించునట్లు వారికి బోధించి వారిని బయటకు పంపించినాడు; "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" లూకా 19:10.

యేసు సిలువకు మేకులతో కొట్టబడుటకు పోవు మార్గమంతటిలో మరియు ఆయన సిలువ మరణ సమయములో ప్రజలను సువార్తీ కరించుట కొనసాగించినాడు (లూకా 22:28-31, 42, 43). దేవుడు ఆయన భౌతిక జీవితమును పునరుద్ధరించినాడు మరియు అదేరోజు యేసు, తన సువార్తీకరణ ప్రణాళికను మరల ప్రారంభించుటకు ఎమ్మాయి దారిలో ఇద్దరిని కలిసినాడు. "ఆయన శ్రమపడిన తరు వాత నలువది దినముల వరకు వారి కగుపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను" అపొ. కార్య. 1:3.

క్రీస్తును ప్రేమించు క్రైస్తవులు ఆయన బోధలకు విధేయులవ్వవలెను. అపొస్త లులు మరియు అపొస్తలుల ద్వారా బోధ నొందినవారు, యేసుక్రీస్తు నుండి క్రింది ఆజ్ఞను పొందియున్నారు;

*అయితే యేసు వారియొద్దకు వచ్చి-పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను. మత్తయి 28:18-20*